అడల్ట్స్ ఓన్లీ!

''నేనడిగే ప్రశ్నలకు నిస్సంకోచంగా బదులు చెబుతావనే నీకీ ఏకాంతం కల్పించాను. ఇక నేను ప్రారంభించవచ్చా?'' అన్నాడు రంగనాధం జడ్జిలా.


''ఊ'' అంది సుజాత.

''మా ఇంట్లో మూడేళ్లుగా వుంటున్నావు. లేనిదానివైనా నిన్ను మాతో సమంగా మా ఇంట్లో మనిషిగా చూసుకుంటున్నాం. అవునా?'' అడిగాడాయన.

''ఊ''

''ఇంట్లో వేరెవరూ లేని సమయంలో మా అబ్బాయి నీపై అత్యాచారం చేశాడని నీ ఆరోపణ. అవునా?''

''ఆరోపణ కాదు. నిజం.''



# న్యాయపోరాటం

**-వసుంధర**

పదిహేడేళ్ల సుజాత ఆశ్రయానికై రంగనాధం ఇంటికి వచ్చింది. అంతస్తులో తనతో తూగదని దూరపు బంధువన్న భావంతో రంగనాధం ఆమెను తన ఇంట్లో వుండనిచ్చాడు.

ఆశ్రయమిచ్చాడని రంగనాధానికి పేరొచ్చింది. ఆయన భార్యకూ, కూతురుకీ పనిమనిషిలాంటి చెలికత్తె దొరికింది. ఆయన కొడుక్కి ఆశాదీపం వెలిగింది. ఆమెకు భావి పునాది పడింది.

ఆ ఇంట్లో అందర్నీ సంతృప్తి పరుస్తూ రంగనాధం కొడుక్కి అందకుండా తప్పించుకుంటూ మూడేళ్లలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిందామె. ఫలితాలు రాగానే రంగనాధం ఆమెకు ఉద్యోగం వేయిస్తానన్నాడు. ఇక తన కాళ్లమీద తాను నిలబడగలనని ఉత్సాహ పడుతున్న సమయంలో కాలు జారిందామె.

అడుగడుగూ ఆచితూచి వేసే సుజాతకు కాలు జారే అవకాశంలేదు. కానీ ఆమె ఇక తన ఇల్లు విడిచిపోనున్నదేమోనన్న కంగారులోనో ఏమో రంగనాధం కొడుకు ఒకరోజు ఏకాంతంలో ఆమె చేయి పట్టుకున్నప్పుడు ప్రతిఘటన విఫలం కావడంతో జారిందామె కాలు.

కర్తవ్య నిర్వహణలో తనకు తానే సాటి అనిపించుకున్న సుజాత వెంటనే అబ్బాయి తల్లికి ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదును ఆవిడ తన భాషలో భర్తకు చేరవేసింది. రంగనాధం సుజాతను పిలిచి ''రాత్రి నీతో ఏకాంతంగా మాట్లాడాలి. నీకు న్యాయం జరిపించడానికి నేను కాదు, నీ మాటలే సహకరిస్తాయి కాబట్టి అంతవరకూ బాగా ఆలోచించుకో'' అని చెప్పి అప్పటికి బయటకు వెళ్లిపోయాడు.

రాత్రికి రంగనాధం తన గదిలో సోఫాలో ఆమెను విచారించడానికై కాలుమీద కాలేసుకుని హుందాగా కూర్చున్నాడు. ఫుల్‌సూట్లో ఉన్నాడేమో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాడు.


అప్పుడు సుజాత ఆ గదిలోకి ప్రవేశించింది. ఆమె సాదాతనమంతా చీరలోనూ, సీదాతనమంతా ముఖంలోనూ తెలుస్తోంది. ఆమె రంగనాధం ముందుకు వచ్చి ఆగి ఆయన్ను చూసింది. కాలు జారిన తనను కాలుమీద కాలేసుకుని విచారించబోయే ఆయన ముఖంలో కాలుడే కనిపించాడామెకు.

అప్పుడు రంగనాధం ఆమెను చూసాడు. ఆ చూపులామెచుట్టూ కటకటాలు నిర్మించాయి. ఆమె బోనులో ముద్దాయి అయింది. ఇక కూర్చునే ప్రసక్తే లేదు.

''అదే నిజమైతే ఆ దారుణాన్ని పెళ్లితో సవరించాల్సిన బాధ్యత నాకుంది. కానీ అది వయసు ప్రభావానికి లోనై ఇద్దరు కలిసి చేసిన తప్పయితే నిజాయితీగా నీ తప్పును ఒప్పుకో. మంచి సంబంధం చూసి నీకు వేరే పెళ్లి చేస్తాను.''

''మీ అబ్బాయి ఏం చేసాడో చెప్పాను. మీరేం చేస్తారో మీ ఇష్టం.''

సుజాత గొంతులో భయంలేదు. ధృడత్వముంది. దానికి రంగనాథం ఇబ్బంది పడుతూనే ''మా అబ్బాయి శేఖర్ స్వత హాగా బుద్ధిమంతుడు. మామూలుగా ఉండే పరాయి ఆడపిల్లల్ని కన్నెత్తి చూడడు. అయినా వయసులో ఉన్నాడు గదా. మామూలుగా లేనివాళ్లను చూడాలనుకోవచ్చు. అలాంటి సందర్భమేమైనా మీ మధ్య వచ్చిందా?'' అన్నాడు.




''మామూలుగా లేకపోవడమంటే?'' సుజాత అమాయకంగా అడిగింది.

రంగనాథం ఆమెకు బదులివ్వాలికదా. అందుకని సంకోచాన్ని పూర్తిగా విడిచిపెట్టి కాస్త వివరంగానే చెప్పాడు.

అందరాడవాళ్లకూ గుండె ఎత్తులొకేలా వుండవు. కొందరికి ప్రదర్శించాలనుకున్నా కనబడవు. కొందరికి దాచాలనుకున్నా దాగవు. సుజాత ఈ రెండో తరగతికి చెందినదని నిర్ణయిస్తూ- అయినప్పటికీ దాచాలనుకుంటే పైట కొంత సహకరిస్తుందన్నాడాయన. అయితే మామూలుగా లేనివాళ్లు పైట జారితే వెంటనే సవరించుకోరుట. ఒకోసారి జారిన పైటను అలాగే వుంచి అందాలు బహిర్గతం అయ్యేలా ముందుకు వంగుతారట.

ఆయన వివరణ ఇంకా దూరం వెళ్లకుండా ఆపుతూ-

''అర్థమైంది. అన్ని వేళల్లోనూ ఇప్పుడెలా వున్నానో అలాగే వుంటాను'' అంది సుజాత.

రంగనాథం తడబడ్డాడు. నిజానికి సుజాతనప్పుడు చూస్తే ఆమె రెండవ తరగతికి చెందినదని మామూలు వాళ్లు గుర్తించలేరనిపిస్తుంది. ఆయన గొంతు సవరించుకుని-

వయసు రేపే కుతూహలమంతా ఇంతా కాదు. ఎంతో మర్యాదగా కనబడే పురుషులు కూడా బాత్రూంలో స్నానం చేసే ఆడవాళ్లని చూడ్డానికి రహస్యమైన ఏర్పాట్లు రకరకాలుగా చేసుకుంటారు. పరువును నమ్మే ఆడది ఇది తెలిసి మసులుకోవాలి. బాత్రూం తలుపు కన్నంలోంచి చూసేవాళ్లకి నువ్వెలా కనబడతావు?'' అన్నాడు.

''అది నాకెలా తెలుస్తుంది?'' అంది సుజాత. అదాయననింకో తరహా వివరణకు పురిగొల్పుతుందని ఊహించని అమాయకత్వంతో.

రంగనాథం విజృంభించాడు.

''ఎందుకు తెలియదు? నేనడిగే ఈ ప్రశ్నలకు జవాబు నీకు తెలిస్తే అన్నీ నీకు తెలిసినట్టే. నువ్వు బాత్రూంలో బట్టలు పూర్తిగా విడిచి స్నానం చేస్తావా? వళ్లు నిలబడి తోముకుంటావా? కూర్చుని తోముకుంటావా? కుళాయి వైపు తిరిగి వుంటావా? బాత్రూం తలుపువైపు తిరిగి ఉంటావా?''

**వయసు రేపే కుతూహలమంతా ఇంతా కాదు. ఎంతో మర్యాదగా కనబడే పురుషులు కూడా బాత్రూంలో స్నానం చేసే ఆడవాళ్లని చూడ్డానికి రహస్యమైన ఏర్పాట్లు రకరకాలుగా చేసుకుంటారు.**

''నాకెలా తెలుస్తుంది? బాత్రూంలో చిమ్మచీకటి. పట్టపగలైనా సరే అక్కడ నాకు నేనే కనిపించను'' అంది సుజాత శాంతంగా.

రంగనాథం గతుక్కుమన్నాడు. ఆ ఇంట్లో అందరితో సమంగా చూడబడే సుజాతకు బాత్రూం వేరు. ఆ బాత్రూం ఆమె చెప్పినట్టే వుంటుంది. తన ప్రశ్నలు బూమరాంగ్ అవుతున్నాయనిపించి ఆయన ఆ విషయం అక్కడితో వదిలిపెట్టి-

''కొందరాడపిల్లలు మగాడి విషయంలో చిటికెన వేలు తగిలితే చాలు పెద్ద రగడ చేస్తారు. కొందరు అక్కడ చెయ్యివేసినా సరే లేనిపోని గొడవెందుకులే అని తెలిసీ తెలియనట్లు ఊరుకుని విదిలించుకుని వెళ్లిపోతారు. మావాడెప్పుడైనా నీవంటిమీద అక్కడ చెయ్యి వేసాడా? అప్పుడు నువ్వు ఊరుకున్నావా?'' అంటూ ముందుకు పోయాడు.

అక్కడ అంటే ఎక్కడని అడగలేదు సుజాత. తల అడ్డంగా ఊపి ''మీ మొదటి ప్రశ్నకు తల అడ్డంగా ఊపానండీ. ఇక రెండో ప్రశ్నకు జవాబు అవసరం లేదు కదండీ'' అంది. ఆ గొంతులో ఇంకా అమాయకత్వం ధ్వనిస్తూ వుంది.

రంగనాథం వెంటనే మరో ప్రశ్నలో చొరబడుతూ ''పడుచు వయసుకు కలలెక్కువ. ఆ కలల నిండా తీరని

## A జోక్స్

### వికారం

మెడికల్ షాపతన్ని పెళ్లి చేసుకున్న ఓ అమ్మాయి తమ శోభనం రోజు సాధారణంగా వచ్చే రోగాలకు ఏయే మందులు వాడతారో అడిగి తెలుసుకుంటోంది. మధ్యలో అతను-''ఇవన్నీ ఇప్పుడెందుకు?'' అని అడిగాడు.

''మూడు రోజుల నుంచి ఏమిటో ఒకటే వికారంగా వుంటోందండి మరి'' అనేసి నాలిక్కరుచుకుందామె.

-తమ్మిశెట్టి భుజంగరావు (పాలకొల్లు)

### కండిషన్

''నెలకి ఒకట్రెండుకన్నా నాగాలు పెట్టకూడదు. కాఫీ, టిఫినూ రోజూ ఇస్తాను. కానీ అన్నమూ, కూరా మిగిలినప్పుడు మాత్రమే పట్టుకెళ్లాలి. సంవత్సరానికి రెండు పాత చీరలు మాత్రమే ఇస్తాను'' కొత్తగా పన్లో చేరడానికి వచ్చిన పనిమనిషితో కండిషన్స్ ఏకరువు పెడుతూ అంది తాయారు.

''సరేనమ్మా కానీ నాది కూడా ఓ కండిషన్'' అంది పని మనిషి.

''ఏంటది?''


''అయ్యగారితో సంబంధం ఏర్పడ్డాక ఆయనిచ్చే బహుమతులకి మీరడ్డు చెప్పకూడదు''


-భానుకిరణ్ (సీతాఫల్‌మండి)

### పోటీ

ప్రతి విషయంలోనూ పక్కింటి పంకజాక్షితో పోటీ పడుతూంటుంది పార్వతమ్మ. ఒక రోజు పంకజాక్షి కూతురు మాధవి పెళ్లి కాకుండానే నెల తప్పిందని తెలిసింది పార్వతమ్మకి. వెంటనే ఆమె తన పెళ్లికాని కూతుర్లిద్దర్నీ పిలిచి ఇలా అంది-''హు...మీరూ ఉన్నారు దేనికీ?''

-భానుకిరణ్ (సీతాఫల్‌మండి)




కోర్కెలు పురివిప్పి నాట్యం చేస్తుంటాయి. ఆడది అలాగున్న సమయంలో పురుషుడు చెంత చేరితే అది కలో నిజమో అర్థం కాదామెకు. అరమూత కన్నుల ఆడది పురుషుడి చొరవను పెంచుతుంది. ఈనాటి యువతీ యువకుల పరిజ్ఞానం కూడా తక్కువేమీ కాదు. స్త్రీని ఎలా ప్రేరేపించాలో ప్రతి యువకుడు తెలుసుకోగలుగుతున్న కాలమిది. అర్ధనిద్రావస్థలో ప్రేరేపణకు లొంగిపోయి ఆడది తన్ను తాను మగాడికి సమర్పించుకున్న సంఘటనలు కోకొల్లలు. నీ విషయంలోనూ అలా జరిగిందా?'' అన్నాడు.

సుజాతని ఆ ప్రశ్న ఎక్కడ గుచ్చుకుందో మరి ఆమె కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

జింక కన్నీళ్లు వేటగాడి మనసు కరిగించవన్న సామెత ఉండనే ఉంది. రంగనాథం ఆమె కన్నీళ్లకు అదే రీతిలో స్పందిస్తూ ''నీ ముఖంలో నాకు ప్రేరేపణ అంటే తెలియని దానివని నమ్మించడానికి ప్రయత్నం కనిపిస్తోంది. పోనీ నువ్వలాంటి దానివనే నమ్ముతాను. ఈ పుస్తకంలో ఈ ఫోటోలు చూడు. ప్రేరేపణ గురించి తెలుస్తుంది'' అంటూ తన ఒడిలోంచి ఒక పెద్ద పుస్తకం తీసి తెరచి పట్టుకుని ఫోటోలను ఆమెవైపు తిప్పాడు.

ఫోటోలు చూడ్డానికెవరైనా కళ్లు తెరుస్తారు. కానీ వాటిని చూస్తూనే ఆమె కళ్లు అప్రయత్నంగా మూతలుపడ్డాయి.

''ఇప్పుడు చెప్పు. ఈ విధంగా ప్రేరేపిస్తే లొంగిపోనని ఒట్టేసి చెప్పగలవా?'' రంగనాథం గంభీరంగా అడిగినా ఆయన గొంతులో వణుకుంది.

పుస్తకం మడిచి తిరిగి ఒడిలో పడేసుకున్న చప్పుడయ్యాకనే కళ్లు విప్పిన సుజాత ''ఈ ప్రశ్నకు బదులు చెప్పేటంత అనుభవం నాకు లేదు. బహుశా మీ అమ్మగారినో, భార్యనో, అక్కనో, చెల్లినో అడిగితే జవాబు తెలుస్తుంది'' అంది.

ఆమె తప్పుగా ఏమీ మాట్లాడలేదు. వాళ్లందరూ పెళ్లయినవాళ్లే మరి. అయినా రంగనాథానికి కోపం వచ్చింది. ఆవేశంలో శరీరం కాస్త ఊగింది. ఏదో అనాలనుకున్నాడు. అనలేదు. ఏదో చేయాలనుకున్నాడు. చేయలేదు. అందుక్కారణం వివేకంకాదు. భయం. ఎదురుగా సుజాత మండుతున్న నిప్పులా వుంది. ఆమెను అంటించింది తన కొడుకేనని ఆయనకు తెలుసు. కానీ ఇప్పుడామెను ఆయన ప్రశ్నలతో తాకడానికి కూడా భయపడుతున్నాడు. కొన్ని విషాలను నిప్పులో వేస్తే విషవాయువులు పుట్టి వేసినవాడినే హతమార్చగలవు.

రంగనాథం తమాయించుకుని ''జరిగిందానిలో మావాడి తప్పెంతో అంచనా వేయడానికే నేను ఇన్ని వివరాలు అడగాల్సి వచ్చింది. అన్యథా భావించక జరిగిందానిమీద నీ అభిప్రాయమేమిటో నిజాయితీగా చెప్పు'' అన్నాడు.

సుజాత గొంతు సవరించుకుని ''సరిగ్గా మూడ్రోజుల క్రితం మీ అబ్బాయి నాపై అత్యాచారం చేశాడు. మా పెళ్లి జరిపిస్తారన్న ఆశతోనే మీ దగ్గరకు వచ్చాను. మీరు వివరాలు అడిగారు. నేను చెప్పాను. ఇప్పుడు నాకో విషయం అర్థమయింది. పురుషుడికి మానంలేదు'' అంది.

''గొప్ప జీవిత సత్యం తెలుసుకున్నావు. ఇంతకీ నీ నిర్ణయమేమిటి?''

''మీ అబ్బాయి నాపై అత్యాచారం చేశాడు. అది నిజం. అయినా నేనతడ్ని పెళ్లి చేసుకోను.''

రంగనాథం ముఖం సంతోషంతో వెలిగిపోగా ''శభాష్!'' అన్నాడాయన అప్రయత్నంగా.

''నీ నిర్ణయం నీ ఆరోపణలోని బలాన్నీ, భవిష్యత్తుపై నీ ఆశనూ చెప్పక చెబుతోంది. నీ తెలివిని అభినందిస్తున్నాను.''


''నాది తెలివికాదు. అత్యాచారం చేసిన వాడిని భర్తగా అంగీకరించగలనేమోగానీ మానభంగం చేసినవాడిని పితృసమానుడైన మామగారిగా భరించలేనుకదా. మీ అబ్బాయిని పెళ్లి చేసుకోకపోవడానికి అదే కారణం.''

ఈ ఆరోపణ రంగనాథం ఊహించనిది. ఆయన షాక్‌లోంచి తేరుకునేలోగా ''మీవల్ల నాకు మానభంగం ఎప్పుడు జరిగిందా అని ఆశ్చర్యపోతున్నారా? ఇది వినండి'' అంటూ తన బొడ్లోంచి పాకెట్ టేప్ రికార్డర్ తీసి రీవైండ్ చేసి ప్లే బటన్ నొక్కింది.

టేపు తిరుగుతోంది. మాట పలుకుతోంది.

అది తనకు న్యాయం జరిపించమని మొర పెట్టుకుంటున్న ఒక యువతిపై జరిగిన అత్యాచారంలా వుంది. న్యాయ పోరాటంలో అబలపై జరిగిన మానభంగంలా వుంది.

రంగనాథం వైపు నిర్భయంగా తలెత్తి చూసిందామె. అతనిలో ఇంతకుముందున్న ధైర్యం ఇప్పుడులేదు. చేసిన తప్పు కళ్లముందు భయపెడుతుంటే రంగనాథం చేతులు వణికాయి. ★



## రెమ్యూనరేషన్!

'శివయ్య' సినిమా తర్వాత మీరు పారితోషికం భారీగా పెంచేయడంతో నిర్మాతలు మీ దగ్గరకి రావాలంటే భయపడుతున్నారు కదా అని హీరో రాజశేఖర్‌తో అంటే- 'శివయ్య హిట్ అయ్యాక పారితోషికం పెంచిన మాట నిజమే. అలాగే 'నేటి గాంధీ' పరాజయం తర్వాత తగ్గించేసిన మాట కూడా వాస్తవమే. 'శివయ్య' హిట్ కాగానే వరసగా 20 మంది నిర్మాతలు డేట్స్ కావాలంటూ వచ్చారు. ఇప్పుడు 'నేటి గాంధీ' ఫ్లాప్ కావడంతో వాళ్లలో అయిదుగురే మిగిలారు. మిగతా వాళ్ల అడ్రసు లేదు. అయినా మార్కెట్‌ని బట్టి పారితోషికాన్ని పెంచడం, తగ్గించడం అనేవి మామూలే. ఇందులో చెప్పుకోతగిన విశేషం ఏముంటుంది? నా రాబోయే 'బొబ్బిలి వంశం' చిత్రం తిరిగి నాకో హిట్ ఇస్తుందన్న నమ్మకం నాకుంది'' అంటున్నాడు రాజశేఖర్.

-జె.ఎం.